# PCT – JCF – AGE
## Leadership Building Programme

### 1. LBP ప్రోగ్రాం ఉద్దేశ్యం:

AGE ప్రాజెక్ట్ లో భాగంగా గత 1 ½ సంవత్సారాల నుండి దాదాపుగా 150 మంది ఆడపిల్లలకి సానిటరీ పాడ్స్, న్యూట్రిషన్ పౌడర్ లను అందిస్తూ, వారి ఆరోగ్యానికి బాసటగా నిలుస్తు తద్వారా వారి చదువుకి ఆటంకం కలగకుండా చేయడం ఉద్దేశ్యం. అయితే, ఈ పిల్లలకి కేవలం ఆరోగ్య రక్షణ తో పాటు, సామర్ధ్యాల పెంపు కూడా అవసరమని PCT భావించింది. వారిలో నిగూడంగా దాగి ఉన్న కళలను, నైపుణ్యాలను వెలికి తీసి వారిని ప్రోత్సహించడమే Leadership Building Programme ముఖ్య ఉద్దేశ్యం. ఈ కార్యక్రమం లో భాగంగా పిల్లలలో పెంపొందించాలనుకున్న/ మెరుగు పరచాలనుకున్న నైపుణ్యాలు

1. స్వీయ అవగాహన
2. Team Work
3. సహానుభూతి
4. Leadership
5. Communication
6. Career Guidance

### 2. LBP – Date & Venue

| Day | Date | Venue | No.Of Students |
|---|---|---|---|
| DAY – 1 | 30-09-2019 | Lions Club Hall, Samalakot | 20 |
| DAY – 2 | 01-10-2019 | ZPHS Unduru | 55 |

### 3. LBP – విధానం

#### A. Grouping:

వివిధ పాఠశాలల నుండి వచ్చిన పిల్లలను వేరు వేరు గ్రూపులుగా వేరుచేసాము. తద్వారా కొత్త వారితో పరిచయం, వారితో కలిసి వారి భావాలను పంచుకోవడం, కొత్త విషయాలు నేర్చుకోవడం, వారిలో ఏర్పడే conflicts ను హేండిల్ చేయడం లాంటివి చేస్తూ team వర్క్ ని అలవరచాలనే ఉద్దేశ్యం తో. గ్రూప్ లకు పేర్లు పెట్టుకోమని సుచించాము.





## B. Mentorship:

గ్రూపులు అన్నిటికి ఈ కార్యక్రమం ఉద్దేశ్యం అర్ధమయ్యేలా చెప్పడానికి, వారికి ఏర్పడే సందేహాలను తీర్చడానికి, అవసరమయిన గైడెన్స్ ఇవ్వడానికి ప్రతీ గ్రూపుకి PCT సభ్యులలో ఒకరిని మెంటార్ గా ఉంచాము.

## C. Positive Note & Purpose of LBP:

ఒక మంచి ఆలోచన తో రోజు ప్రారంభం అయితే రోజంతా కొత్త ఉత్సాహం తో ఉండాలనే ఉద్దేశ్యం తో ఆడియో విజువల్స్ ద్వారా లఘు చిత్రాన్ని ప్రదర్శించి, వారి చేతే దానిని విశ్లేషణ జరిపించాము.

ఈ కార్యక్రమ ఉద్దేశ్యాన్ని, AGE ప్రాజెక్ట్ యొక్క దీర్ఘ కాలిక లక్ష్యాలను వారికి వివరించి, కార్యక్రమాన్ని ప్రారంభించాము

## D. Team Building Activity (Longest Chain Possible)

బృందాలుగా విభజించిన తరువాత ప్రతీ బృందానికి, వారి బృందాన్ని బల పరచుకునే అవకాశం అందిస్తూ, వారిలో వారికి, సఖ్యత, communication ని మెరుగు పరిచేందుకు ఒక యాక్టివిటి ని నిర్వహించాము. వారి దగ్గర ఉన్న వస్తువులతో అతి పెద్ద chain ను పేర్చమని సుచించాము. ప్రతీ బృందం మొదట స్థానం లో నిలవాలనే స్ఫూర్తి తో వారి సృజనాత్మకతను ఉపయోగించి chains ను పేర్చారు. వారి team వర్క్, సమయపాలన, చురుకుదనం మాకు ఏంతో ఆశ్చర్యాన్ని కలిగించి, ఈ కార్యక్రమాన్ని బాగా నిర్వహించాలనే ఉత్సాహాన్ని మాలో నింపింది





**E. Empathy (Life Skill):** "empathy – సహనుభూతి" ఎదుటివారి భావనలని, బాధని పూర్తిగా తనదిగా భావిస్తూ వారిని అర్థం చేసుకోవడం, తగినట్టు స్పందించడం ప్రతీ జీవి లక్షణం. నాయకత్వం వహించడానికి ఈ నైపుణ్యం చాలా అవసరం. WHO ( World Health Organization) ప్రతిపాదించిన 10 అతి ముఖ్యమయిన జీవన నైపుణ్యాలలో ఒకటయిన నైపుణ్యం "సహానుభూతి". ఇది అందరు ప్రదర్శిస్తూనే ఉంటారు కాని మరింత మెరుగుపరిచేల దీని గురించి వివరించి, కొన్ని యాక్టివిటి లా ద్వారా వారే అర్థం చేసుకునేల ప్రోత్సహించాము






**F. Importance of Book Reading:**

ప్రస్తుత విద్యా విధానం చదువు అంటే బట్టి పట్టడం, ఎలాగోలా 10/10 తెచ్చుకోవడం అనే స్థాయికి వచ్చింది. ఈ ఆలోచన విధానాన్ని మార్చడానికి పిల్లలకు అక్షరాస్యత – విద్య కి మద్య ఉన్న తేడాని తెలియచెప్పాము. నిజమయిన విద్య ఆవశ్యకతను వివరించి, పుస్తక పఠనం వలన కలిగే అపరిమిత ప్రయోజనాలను వివరించాము. చుట్టూ జరిగే విషయాలను తెల్సుకోవడం, కొత్త కోర్సులు, ప్రభుత్వ విధానాల లో మార్పుల పై అవగాహన ఏర్పరచుకోవాలంటే న్యూస్ పేపర్ చదవడం ఎంత అవసరమో వివరించాము. టెక్నాలజీ వలన కలిగే దుష్ప్రయోజనాల కన్నా ప్రయోజనాలు చాలా ఎక్కువ ఉన్నాయని, వాటిని వివరిస్తూ కొన్ని websites ను you tube లింక్ లను పిల్లలకు ఇచ్చాము

**G. Role Play**

LBP కార్యక్రమం మొత్తానికి ఆకర్షణీయంగా నిలచింది, పిల్లలలో లో ఉన్న కళలలను, సృజత్మకతను వెలికి తీసింది ఈ యాక్టివిటి. పిల్లలు పుస్తకం కంటే కూడా చుట్టూ ఉన్న పరిస్థితిలు, వ్యక్తులను చూసి ఎక్కువగా నేర్చుకుంటారు/ ప్రభావితం అవుతారు అనే దానికి అతి పెద్ద ఉదాహరణ ఈ యాక్టివిటి.

కొన్ని సామజిక అంశాలను ఎంచి, ప్రతీ బృందానికి ఒకో అంశాన్ని ఇచ్చి వాటి పై వారికి తోచిన రీతిలో ఒక లఘు నాటికను వేయమని సుచించాము

అంశాలు: 1) బాల్య వివాహాలు 2) మూఢ నమ్మకాలు 3) పిల్లలపై లైంగిక వేధింపులు 4) ధూమపానం 5) పౌష్టికాహార లోపం 6) Mass copying

ప్రతీ బృందం ఒక్కోఅంశం మీద ఎంతో కూలంకుశంగా చర్చ జరిపి, బృందం లో ఉన్న అందరి అనుభవాలను జోడించి చక్కటి నాటికలను ప్రదర్శించారు. సమస్య ని చూపిస్తూ, వారి పరిధి లోని పరిష్కారాలని సూచించారు.









## H. Career Guidance

ప్రాజెక్ట్ లోకి ఎంపిక చేసుకున్నవారిలో దాదాపుగా అందరు 8, 9 వ తరగతి చదువుతున్న వారే, 10 తరువాత ఏమి చదవాలనే విషయం పై ఎవరికీ స్పష్టత లేనట్టుగా గమనించాము. ప్రతీ ఒక్కరికి లక్ష్యం ఉన్నప్పటికీ దానిని ఎలా చేరుకోవాలో అనే విషయం పై వారికీ గైడెన్స్ అవసరమని తెల్సుకున్నాము. వారికి ఉన్న లక్ష్యాల ను తెల్సుకోవడం కోసం ఒక యాక్టివిటి ద్వారా చార్ట్ పై వారి లక్ష్యాన్ని రాసి అంటించమని చెప్పాము. తదుపరి కార్యక్రమం లో వారికీ అవసరమయిన గైడెన్స్ PCT టీం అందిస్తుంది




## I. Project Work:

ఈ కార్యక్రమం లో నేర్చుకున్న, అనుభవం చెందిన కొన్ని అంశాల పై మరింత పట్టు సాధించాలంటే వారికి ఇంకొక అవకాశం కావాలి, వారంతట వారే నేర్చుకునే ఒక అవకాశం కలిపించడానికి ప్రతీ ఒక్కరికి ప్రాజెక్ట్ వర్క్ ఇవ్వడం జరిగింది

" బాల్య వివాహాల పై సర్వే – బాల్య వివాహాలు చేసుకున్న వారింటికి వెళ్లి, వారితో మాట్లాడి, పెళ్లి చేసుకున్న తరువాత వారికి ఏర్పడిన ఇబ్బందులు, ఆరోగ్య సమస్యలు, వారి అభిప్రాయాలను సేకరించి దానికి డాక్యుమెంటేషన్ చేయమని సుచిOచాము

ప్రత్యేకంగా ఇదే అంశం పై ప్రాజెక్ట్ ఇవ్వడానికి కారణం – ప్రాజెక్ట్ లోకి ఎంచుకున్న పిల్లలందరూ, ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు చెందిన వారు, సాధారణంగా ఈ కుటుంబాలలో 10 వ తరగతి తరువాత పెళ్లి చేయాలనే ఆలోచన ఉంటుంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా పిల్లలు వారంతట వారే బాల్య వివాహాల వలన నష్టాలను కళ్లారా చూడగలరు, అలాగే ఆడపిల్లకి ఆర్థిక స్వతంత్రం, ఆరోగ్యం ఎంత ముఖ్యమో అర్థం చేసుకోగలుగుతారు. తద్వారా ఈ కుటుంబాలలో బాల్య వివాహాలను జరగకుండా ఆపే ప్రయత్నం ఈ ప్రాజెక్ట్ వర్క్.

ఈ ప్రాజెక్ట్ వర్క్ ని చేసిన వారికి బహుమతులు కూడా ఉంటాయని చెప్పాము






## J. Distribution:

- స్వేచ్ఛ చేతి ప్రతి: ఈ ఏడాది స్వేచ్ఛ చేతి ప్రతి కొత్త ఎడిషన్ ను రిలీజ్ చేసాము ( లైన్ డ్రాయింగ్స్, emotional changes ను add చేసాము), ఈ పుస్తకాన్ని ప్రతీ అమ్మాయికి ఇచ్చాము
- IRON SYRUP: ప్రోటీన్ పౌడర్ ను ఎవరు సరిగ్గా వాడటం లేదు కాబట్టి అందరికి syrups ను ఇచ్చి వాటిని వాడమని సుచిన్నాము
- Deworming Tablets: కార్యక్రమం కు హాజరు అయిన పిల్లలు అందరికి అక్కడే ఈ టాబ్లెట్స్ ను వేయించాము





## 4. Transport & Facilities:

రెండు రోజుల ఈ కార్యక్రమానికి పిల్లలని వారి స్కూల్ నుండి తీసుకురావడానికి ప్రత్యేకంగా van లను ఏర్పాటు చేసాము. PCT నుండి ఒక ప్రతి నిధి ప్రతీ స్కూల్ కి వెళ్లి పిల్లలని తీసుకువచ్చి, మళ్లి జాగ్రత్తగా దింపడం వరకు పూర్తి భద్రత అందించాము



రోజు మొత్తం కార్యక్రమం ఉండటం వలన రెండు చిన్నపాటి విరామాలు, భోజన విరామం ఇచ్చాము. పిల్లలకు పూర్తి నాణ్యత తో కూడిన భోజన సదుపాయాలు ఏర్పరిచాము.





## 5. Our Observations:

- దసరా సెలవులు అయినప్పటికీ పిల్లలు ఉత్సాహంగా **హాజరు** కావడం గమనార్హం. ZPHS చంద్రంపాలెం నుండి ఒక స్టూడెంట్ తన పుట్టిన రోజు అయినా సరే, రోజు మొత్తం మనతో పాటు తన సమయాన్ని గడిపింది. తన నిర్ణయాన్ని అభినందిస్తూ PCT టీం తన పుట్టిన రోజుని చివరిలో celebrate చేసింది



- **స్కూల్ యాజమాన్యం** పిల్లలను పంపించడానికి సమ్మతించడం, ఒక పాఠశాల HM వారి స్కూల్ నే వేదికగా ఇచ్చారు. సెలవులు అయినప్పటికీ ఒక పాఠశాల నుండి HM వచ్చి కార్యక్రమాన్ని పూర్తిగా వీక్షించి, పిల్లలకు మంచి సూచనలు చేసారు
- **న్యూట్రిషన్ పౌడర్ ఎక్టివిటి**: ఒక ఖాళీ బిందెను తెచ్చి, పిల్లలకు దానిలో న్యూట్రిషన్ పాలు ఉన్నాయి, వచ్చి తీసుకోండి అన్నప్పుడు ఒక్కరు కూడా ముందుకు రాలేదు. దీని బట్టి పిల్లలకి మనంఇచ్చే న్యూట్రిషన్ పౌడర్ ను వాడటం లేదని విషయాన్ని అర్ధం చేసుకోగలిగాము. దీనికి ప్రత్యామ్నాయాన్ని చూడాల్సిన అవసరం ఉంది
- ప్రోగ్రాం కి హాజరు కమ్మనప్పుడు పిల్లల **తల్లి తండ్రులు** కూడా చాలా ఆశక్తిగా వచ్చి కొంత మంది వీక్షించి , కార్యక్రమ ఎంతో ప్రయోజన కరంగా ఉందని చెప్పారు

## 6. Feedbacks

- ✓ Leadership లక్షణాలు గురించి మీరు చెపుతున్నప్పడు ముందు నాలో ఉన్న నాయకత్వ లక్షణాలు గురించి నేను తెలుసుకున్నాను – B. హాసిని, వేట్లపాలెం.
- ✓ నేను వచ్చే ముందు ఈ రోజు ఏమి పరీక్ష పెడతారో అనుకుని భయపడుతూ వచ్చాను కాని ఇక్కడ నేను చాలా మంచి విషయాలు, బాల్య వివాహాలు చేయడం వల్ల వచ్చే నష్టాలు తెలుసుకున్నాను. ఎక్కడైనా నా పరిధి లో బాల్య వివాహం చేస్తుంటే పోలీస్ లకు ఫిర్యాదు చేస్తాను – వీర లక్ష్మి ,వేట్లపాలెం.
- ✓ ఈ రోజు జరిగిన కార్యక్రమం మాకు చాలా బాగా నచ్చింది. ముఖ్యం గా బాల్యవివాహాలు జరగడం వలన కలిగే నష్టాలు తెలుసుకున్నాము. సహానుభూతి గురించి తెలుసుకున్నాను, అది నా జీవితం లో పాటిస్తాను – Y. నాగ మౌనిక, నవర
- ✓ ఇలా వేరే స్కూల్ లో స్నేహితులతో కలిసి ఉండడం నాకు బాగా నచ్చింది. మనం ధైర్యం గా ఉంటే ఇలాంటి పరిస్థితులను అయిన ఎదుర్కోగలము, బాల్య వివాహాలు చేసుకోవడం వలన కలిగే అనర్ధాలను తల్లిదండ్రులకు వివరంగా తెలియచేయాలని తెలుసుకున్నాను – G. శ్రావణి, చంద్రంపాలెం.
- ✓ సెలవులు లో కార్యక్రమం ఎందుకు పెట్టారు అనుకుంటూ వచ్చాను కాని నేను ఇక్కడ చాలా మంచి విషయాలు నేర్చుకున్నాను. మీరు ఈ సారి ఎక్కడ కార్యక్రమం నిర్వహించిన తప్పకుండా వస్తాను – B. నవ్య దీప్తి, పవర
- ✓

- ✓ ఆడపిల్ల పుడితే భారం, పెంచాలంటే కష్టం అని అనుకునే రోజులు ఇప్పటికి ఉన్నా ఎన్ని సమస్యలు మీకు ఎదురవుతున్న మీకు భరోసా గా నిలబడటానికి AGE లాంటి కార్యక్రమాలు మీకు సహకరిస్తున్నాయి. ఆడపిల్ల సమాజానికి ఎంత అవసరమో చాటి చెప్తున్నాయి. ఈ కార్యక్రమన్ని మరిన్ని పాఠశాలలు విస్తరించేలా చేయాలి. ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న JCF, PCT సంస్థలకు నా ధన్య వాదాలు – **V.Venkata Reddy H.M, ZPHS Unduru**

## 7. Followup

- ➢ న్యూట్రిషన్ పౌడర్ కి బదులుగా పిల్లలకు ఏమి ఇవ్వాలో అనే నిర్ణయం తీసుకోవాలి
- ➢ LBP –2 కార్యక్రమాన్ని అతి త్వరలో నిర్వహించాలి











Google Drive Link ( For Event Videos & Pictures)

https://drive.google.com/drive/u/1/folders/1SlyHgoMULB2bkj1U-FG6FNhWzUqb5_Qn